మార్కెట్ చైర్మన్ దక్కేదెవరికో..?

- అధిష్ఠానం ముందు ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే సిఫార్సు లేఖలు
- చైర్మన్ రేసులో మహిపాల్‌రెడ్డి, పడిగెల రవీందర్‌రెడ్డి

రాయికల్: రాయికల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జనరల్‌కు కేటాయించడంతో ఏఎంసీ చైర్మన్‌పై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల లేఖలు అధిష్ఠానం ముందు ఉన్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి ఎవరి లేఖను కరుణిస్తే వారికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవీ దక్కే అవకాశం ఉంది. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి రాయికల్ పట్టణానికి చెందిన మహిపాల్‌రెడ్డి పేరు, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పట్టణానికి చెందిన పడిగెల రవీందర్‌రెడ్డిల పేర్లు సిఫార్సు చేసినట్లు సమాచారం. ఒకే పార్టీకి చెందిన ఇద్దరు ప్రధాన నేతలు లిస్టులు పంపించడంతో సీఎం రేవంత్‌రెడ్డి సైతం తల పట్టుకుంటున్నారు. ఇందులో ఒకరి పేరును ఆమోదిస్తే మరొక నేత అసంతృప్తి చెందే అవకాశం ఉండటంతో రాయికల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉత్తర్వులపై జాప్యం నెలకొంది. దీంతో కాంగ్రెస్ పార్టీలోనే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల మధ్య వర్గ పోరు నడవడంతో పార్టీలోని కాంగ్రెస్ కార్యకర్తలు సైతం ఇద్దరు అగ్ర నాయకులు ఒకే పార్టీలో ఉండటంతో ఎవరి వద్దకు వెళ్లాలో తెలియక తలలు పట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

18 మంది పాలకమండలి సభ్యులు

వ్యవసాయ మార్కెట్ కమిటీలో మున్సిపల్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్, అగ్రికల్చర్ ఏడీ, మార్కెటింగ్ డీఎంవోతో పాటు, 14 మంది పాలకమండలి సభ్యులు ఉంటారు. జిల్లాలో జగిత్యాల, రాయికల్ మినహాయించి దాదాపు అన్ని మార్కెట్ కమిటీలు ఖరారు కావడంతో ఈ రెండు మార్కెట్ కమిటీ చైర్మన్ల నియామకంపై ఎప్పుడు ఉత్కంఠ వీడుతుందో వేచి చూడాల్సిందే.



పెగడపల్లి: మండలంలోని బతికపల్లిలో ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన హోమియో ఆస్పత్రి (ఆయుష్ ఆరోగ్య మందిర్) అరకొర వసతుల నడుమ కొనసాగుతోంది. డాక్టర్‌తో పాటు కంపోండర్, పార్ట్‌టైం వర్కర్ విధులు నిర్వహిస్తున్నారు. సుమారు 35 ఏళ్ల క్రితం అప్పుడు మంత్రిగా ఉన్న జీవన్‌రెడ్డి చొరవ మేరకు హోమియో ఆస్పత్రి నెలకొల్పారు. పక్కా భవనం నిర్మాణం జరగకపోవడంతో స్థానికంగా శిథిలావస్థకు చేరుకున్న ఆరోగ్య ఉపకేంద్రం భవనంల్లో సేవలు అందిస్తున్నారు. కనీసం రోజుకు 30 నుంచి 40 మంది వరకు రోగులు వచ్చి పోతుంటారు. ఇప్పటికైనా పాలకులు, సంబంధిత అధికారులు స్పందించి హోమియో ఆస్పత్రికి పక్కా భవనం నిర్మించాలని కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705346639, 94400 61630, 9705346643

క్లుప్తంగా

ప్రభుత్వ విప్‌ను కలిసిన మార్కెట్ కమిటీ పాలకవర్గం



విప్‌తో ధర్మపురి ఏఎంసీ కార్యవర్గం

ధర్మపురి: నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ సభ్యులు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పాలకవర్గ సభ్యులు విప్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా సభ్యులు విప్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ చిలుముల లావణ్య, వైస్ చైర్మన్ సంగ నర్సింహులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత



నాలాను శుభ్రం చేయిస్తున్న చైర్‌పర్సన్

జగిత్యాల: పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. శుక్రవారం పలు వార్డుల్లో పర్యటించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎవరి ఇంటి ముందు వారు శుభ్రం చేసుకోవడం వల్ల సీజనల్ వ్యాధుల నుంచి బయట పడొచ్చన్నారు. ఇంటి ముందు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కాలనీలో యువత ముందడుగు వేసి పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట మున్సిపల్ అధికారులున్నారు.

విద్యార్థులను కళాశాలకు పంపించాలి



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న అధ్యాపకులు

సారంగాపూర్: విద్యార్థులు క్రమం తప్పకుండా కళాశాలకు పంపించేలా తల్లితండ్రులు విద్యార్థులపై దృష్టి పెట్టాలని అధ్యాపకులు కోరారు. పలువురు విద్యార్థులు కళాశాలకు తరచూ గైర్హాజరు అవుతుండడంతో శుక్రవారం సారంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో విద్యార్థుల ఇళ్లకు వెళ్లి, వారికి అవగాహన కల్పించారు. విద్యార్థులు తరగతులకు హాజరు కాకపోతే చదువులో వెనకబడుతారని వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ వై. రమేశ్‌బాబు, అధ్యాపకులు రాజేందర్, వెంకటేశ్వర్లు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులపై దృష్టి సారించాలి



సూచనలిస్తున్న ఎంపీడీవో జగదీశ్

మల్లాపూర్: పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పనపై దృష్టి సారించాలని ఎంపీడీవో జగదీశ్ అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం పర్యటించి పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలన్నారు. అన్నిరకాల వసతులను కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, బీఎల్వోలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

జీవిత బీమాతో ప్రతీ కుటుంబంలో వెలుగు

ధర్మపురి: భారతీయ జీవిత బీమా సంస్థ ప్రతీ కుటుంబంలో వెలుగునిస్తుందని ఎల్ఐసీ ధర్మపురి బ్రాంచ్ మేనేజర్ శుభాకర్‌రావ్ అన్నారు. జీవిత భీమా 68వ, వార్షికోత్సవం సందర్భంగా ధర్మపురి ఎల్ఐసీ కార్యాలయంలో బీమా వారోత్సవాలను నిర్వహించారు. శుక్రవారం ముగింపు సందర్భంగా ఏజెంట్లకు క్విజ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. పాలసీదారుల సౌకర్యం కోసం డిజిటల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏవో ఎస్.బి నర్సయ్య, డీవోలు శ్రీకర్, మల్లేశం, ఎల్ఐసీ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతులను పూజిద్దాం

జగిత్యాల: ప్రతి ఒక్కరు మట్టి గణపతులను పూజించాలని ఎస్‌కేఎన్‌ఆర్ కళాశాల ప్రిన్సిపల్ అశోక్ అన్నారు. శుక్రవారం స్మార్ట్ గ్రీన్ క్యాంపస్ క్లబ్, ఎకోక్లబ్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల తయారీ, వాటినే పూజించాలని అవగాహన కల్పించడం కోసం ర్యాలీ నిర్వహించారు.

కోరుట్ల: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం మట్టి గణపతులను పంపిణీ చేశారు. విద్యార్థులే స్వయంగా మట్టి గణపతులను తయారు చేసి ప్రదర్శనగా తీసుకవెళ్లి పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సీహెచ్ కృష్ణ మోహన్ రావు, ఎస్‌జీసీ, ఈసీఓ క్లబ్ క్లబ్ బాధ్యులు పాల్గొన్నారు.

ధర్మపురి: ధర్మపురి పట్టణంలో 11వ, వార్డు కౌన్సిలర్ జక్కు పద్మ రవీందర్ ఆధ్వర్యంలో పర్యావరణ మట్టి గణపతులను పంపిణీ చేశారు.2వ వార్డులో బీజేవైఎం పట్టణశాఖ అధ్యక్షుడు గాజు భాస్కర్ ఆధ్వర్యంలో మట్టి గణపతులు పంపిణీ చేశారు.

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు వినాయక చవితి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మట్టితో వినాయకుని ప్రతిమను తయారు చేసి శుక్రవారం పాఠశాలలో ప్రతిష్ఠించారు.



మట్టి గణపతులు పంపిణీ చేస్తున్న విద్యార్థులు



జగిత్యాలలో విద్యార్థులు, అధ్యాపకుల ర్యాలీ

రాయికల్: మండలంలోని మైతాపూర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 40 మట్టి గణపతులను తయారుచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, మట్టి వినాయకులను పూజించి ప్రకృతిని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో హెచ్ఎం మోహన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మల్లాపూర్: పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించాలని రాఘవపేట జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు కోరారు. శుక్రవారం ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు ప్లకార్డులు చేపట్టి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం దామోదర్‌రెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

సారంగాపూర్: మండలంలోని లక్ష్మీదేవిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం మట్టిగణపతులను తయారుచేసి పాఠశాలలో పలువురు విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్ విద్యార్థులు మట్టితో తయారు చేసిన వినాయకులను పంపిణీ చేశారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలో అక్షయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్,టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పోషణ్ మాసోత్సవాలు

జగిత్యాల: పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని సీడీపీవో మమత అన్నారు. పోషణ మాసం పురస్కరించుకుని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ గౌతమి, హేమశ్రీ, స్వప్న, అరుణ పాల్గొన్నారు.

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం బండలింగాపూర్,రంగారావుపేటలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా శుక్రవారం గర్భిణీలు,బాలింతలు,కిశోర బాలికలకు అంగన్వాడీ టీచర్లు పౌష్టికాహారం,బాలమృతం ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందిస్తుందని,సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమాల్లో మండల వైద్యాధికారి అంజిత్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



బండలింగాపూర్‌లో పోషణ మాసోత్సవాలు

పెగడపల్లి: అక్షర నిలయాలుగా అంగన్‌వాడీ కేంద్రాలు రూపుదిద్దు కుంటున్నాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మహేశ్వరి అన్నారు. మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం పోషణ మాసంలో భాగంగా చిన్నారులు, బాలింతలు, కిషోర బాలికల బరువులు, కొలతలు తీశారు. గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు.

గణేశ్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

బుగ్గారం: గణపతి నవరాత్రోత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతీ ఒక్కరూ సహకరించాలని ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి అన్నారు. బుగ్గారం పోచమ్మ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం వివిధ గణేశ్ నవరాత్రి ఉత్సవాల కమిటీలతో స్థానిక ఎస్సై శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అల్లర్లు జరగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, విద్యుత్ ఏఈ బండారి అశోక్, వివిధ కమిటీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

సారంగాపూర్: వినాయక నవరాత్రోత్సవాలు ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని సారంగాపూర్, బీర్‌పూర్ ఎస్సైలు దత్తాద్రి, కుమారస్వామి అన్నారు. శుక్రవారం వినాయక మండపాల నిర్వాహకులతో సారంగాపూర్, బీర్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. మండప నిర్వాహకులు పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో మండపాల నిర్వాహకులు, యువకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐ రాంనర్సింహారెడ్డి

సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు

సామాజిక మాధ్యమాలు వాట్సాప్, పేస్‌బుక్, ఇన్‌స్టాగామ్ వంటి సామాజిక మాధ్యమాలు, ఇతర మాధ్యమాల్లో ఎవరైనా మత విద్వేశాలను రెచ్చగొట్టే విధంగా వీడియాలను, ఫోటోలను, ఇతర రాతపూర్వకంగా సందేశాలను పొస్టు చేసినా, వాటిని షేర్ చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బీర్‌పూర్ ఎస్సై కుమారస్వామి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మెట్‌పల్లి: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.మెట్‌పల్లి పట్టణంలోని 13,25 వార్డుల్లో పర్యటించారు.డ్రైడే కార్యక్రమంలో పర్యటించిన ఆయన,ఇంటింటికి తిరుగుతూ కుండీల్లో నిల్వ ఉన్న నీటిని పారంబోయించారు.దోమల నివారణకు స్ప్రే చేయించారు. కార్యక్రమంలో డీఈ నాగేశ్వర్‌రావు, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్,ముజీబ్,తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం రంగారావుపేటలో డ్రైడే నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి కుండీలలో నీటిలో నిల్వ ఉంచవద్దని,ఇంటి పరిసరాల్లో చెత్త,చెదారం ఉంచవద్దని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి అంజిత్‌రెడ్డి,ఎంపీవో మహేశ్వర్, కార్యదర్శి కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



డ్రైనేజీల వద్ద స్ప్రే చేయిస్తున్న అధికారులు

ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ

మల్యాల: పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు అందరూ కృషి చేయాలని, తమవంతుగా ఏటా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని కొత్త సునీల్ అన్నారు. మల్యాల మండలంలోని అడ్డరోడ్డులోని కొత్త సురేశ్ పెట్రోల్ బంక్‌లో శుక్రవారం మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెట్రోల్ బంక్ మేనేజర్ సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.



మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న కొత్త సునీల్

సంస్కృతీసంప్రదాయాలను పాటించాలి

జగిత్యాల: సంస్కృతీసంప్రదాయాలను పాటించాలని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసే 52 అడుగుల మట్టి విగ్రహావిష్కరణకు రావాలని గోల్డెన్‌యూత్ సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలను నేటి సమాజానికి తెలిసేలా నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు.

పారిశుధ్య పనులు చేయాలి

జగిత్యాలరూరల్: గ్రామాల్లో పారిశుధ్య పనులు ఎప్పటికప్పుడు ముమ్మరంగా చేయాలని ఎంపీడీవో రమాదేవి అన్నారు. శుక్రవారం జగిత్యాల అర్బన్ మండలం మోతెలో పారిశుధ్య పనులను పరిశీలించి ప్రభుత్వ పాఠశాలలోని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో మురికికాలువలను శుభ్రం చేయడంతో పాటు, చెత్తను డంపింగ్‌కు తరలించాలన్నారు. ఇళ్లలో ఎవరు కూడా నీటి నిల్వలు ఉంచుకోకూడదని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

విద్యా సమస్యల కోసం పోరాటం

జగిత్యాల: విద్యా సమస్యల కోసం పోరాటం చేస్తున్నామని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అంగడి కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని నవ్య కళాశాలలో పీడీఎస్‌యూ ఏర్పడి 50 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు సంధ్య, మానస పాల్గొన్నారు.

తరగతి గదికి ఒక టీచర్‌ను నియమించాలి

కోరుట్ల: ప్రతీ తరగతి గదికి ఒక టీచర్ ఉండేలా ఉపాధ్యాయుల నియామకం చేపట్టాలని టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల రామచంద్రం డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన కోరుట్లలోని ప్రభుత్వ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలు అన్నింటిలో తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా నియామక ప్రక్రియ చేపట్టాలన్నారు. సీపీఎస్ విధానం రద్దు చేసి ఓపీఎస్ విధానం పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సత్యప్రకాశ్, మండల అధ్యక్షులు చింత మోహన్‌ప్రసాద్, కృష్ణ రాజన్, రాజయ్య, రాజగోపాల్, లక్ష్మీ, నర్సయ్య, నాగరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల డీఏ బకాయిలు చెల్లించాలి

బుగ్గారం: ఉపాధ్యాయులకు రావాల్సిన డీఏ లను వెంటనే ప్రకటించాలని టీపీయూఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినపల్లి ప్రసాద్‌రావు అన్నారు. సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తూ సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. జీవో 317 పై ప్రభుత్వం నియమించిన మంత్రివర్గ ఉపసంఘమునకు వచ్చిన అన్ని రకాల అప్పీళ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర బాధ్యులు రొట్టె శ్రీనివాస్, నాయకులు ప్రకాశ్, జేశెట్టి సతీష్, చిర్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వం నమోదు చేస్తున్న నాయకులు

పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాలటౌన్: వినాయక చవితి పూజా విధానం, నవరాత్రుల ప్రాశస్త్యం తదితర అంశాలతో విశ్వహిందూ పరిషత్, గణేష్ ఉత్సవ సమితి రూపొందించిన కరపత్రాన్ని శుక్రవారం ఆధ్యాత్మిక గురువు నంబి వేణుగోపాలచార్య కౌశిక ఆవిష్కరించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ జగిత్యాల జిల్లా ప్రతినిధి వేముల సంతోష్, ఏసీఎస్ రాజు,లింగోపేట శ్రీనివాస్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థులకు క్విజ్ పోటీలు

జగిత్యాల: ఆర్‌బీఐ స్థాపించబడి 90 ఏళ్లలో అడుగు పెడుతున్న నేపథ్యంలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా లీడ్‌బ్యాంక్ మేనేజర్ రాంకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం వైద్య కళాశాలలో ప్రిన్సిపల్‌తో కలిసి దానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా పరిధిలో 25 ఏళ్ల లోపు డిగ్రీ విద్యార్థులంతా ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేసుకోవాలన్నారు. విజేతలకు రూ.లక్ష నుంచి రూ.10 లక్షల వరకు బహుమతులుంటాయన్నారు. మరిన్ని వివరాలకు www.rbi90quiz.in వెబ్‌సైట్ సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వైద్యాస్పత్రి సూపరింటెండెంట్ రాములు పాల్గొన్నారు.

ఒలంపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని మానస స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ పాఠశాలకు చెందిన విద్యార్థులు సెమ్స్ ఒలంపియాడ్ వారు నిర్వహించిన జాతీయస్థాయి ఒలంపియాడ్ మ్యాథ్స్ విభాగంలో అత్యంత ప్రతిభ కనబర్చారు. వేదసాయి, విశ్వతేజ స్టేట్‌లో రెండో ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా వారికి రూ.2500 నగదుతో పాటు, ప్రావీణ్యపురస్కార అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రజితరావు, డైరెక్టర్ హరిచరణ్‌రావు, మౌనికరావు అభినందించారు.

విద్యార్థులు పౌష్టికాహారం తీసుకోవాలి

జగిత్యాల: విద్యార్థులు పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని పిల్లల వైద్య నిపుణుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు పోషకాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లు, పోషకాహారం తీసుకోవాలన్నారు. జంక్‌ఫుడ్ తీసుకోకూడదని, బయట హోటళ్లలో రంగుల్లో ఉండే ఆహార పదార్థాలు తీసుకోవద్దన్నారు. కార్యక్రమంలో హెల్త్‌క్లబ్‌కో–ఆర్డినేటర్ నీరజ, చంద్రయ్య, ప్రమోద్‌కుమార్, వరప్రసాద్, రాంచంద్రం, రహీం, జమున పాల్గొన్నారు.

విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలి

జగిత్యాల: విద్యార్థులు ఆరోగ్యపరంగా జాగ్రత్తలు తీసుకోవాలని మాత శిశు సంక్షేమాధికారి డాక్టర్ జైపాల్‌రెడ్డి తెలిపారు. ధరూర్ క్యాంప్‌లోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వైద్య బృందం పాల్గొన్నారు.

సీతారామస్వామి ఆలయానికి విరాళం

కోరుట్ల రూరల్: మండలంలోని ధర్మారం సీతారామస్వామి ఆలయానికి అదే గ్రామానికి చెందిన భూపెల్లి గంగారాం–జల దంపతులు రూ. 50,116 విరాళం అందించారు. ఈ విరాళాన్ని శుక్రవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు దోడ రంజిత్ రెడ్డి, వేల్పుల అంజన్న, వినోద్, పాల్గొన్నారు.

భారీ వర్షాలకు కూలిన ఇళ్లు

మెట్‌పల్లిరూరల్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మెట్‌పల్లి మండలంలో శిథిలావస్థకు చేరిన మొత్తం ఏడు ఇళ్లు పాక్షికంగా కూలినట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు.ఆత్మకూర్‌లో 3, కొండ్రికర్ల,వెల్లుల, రామలచ్చక్కపేట ,చౌలమద్ది గ్రామాల్లో ఒక్కొక్క ఇళ్లు పాక్షికంగా కూలిపోయాయి.దీంతో ఇంటి యాజమానుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన రెవెన్యూ సిబ్బంది,వారికి ఆ మరుసటి రోజే నష్టపరిహారం వచ్చేలా చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఐదు గురికీ రూ.3200 చొప్పున తక్షణ సాయం వారి ఖాతాల్లో జమ చేశారు. ఇళ్లు కూలిన వారు ఆధార్,రేషన్ కార్డు,బ్యాంక్ ఖాతా జిరాక్స్ ప్రతులు,కూలిన ఇంటి ఫోటోతో మెట్‌పల్లి తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని రెవెన్యూ అధికారులు తెలిపారు.

కల్వర్టుకు రైతుల మరమ్మతులు

కథలాపూర్: కథలాపూర్ మండలం తక్కళ్లపెల్లి–మాచాపూర్ గ్రామాల మధ్య వర్షాలకు కోతకు గురైన కల్వర్టుకు స్థానిక రైతులు శుక్రవారం మరమ్మతులు చేపట్టారు. తక్కళ్లపెల్లి– మాచాపూర్ గ్రామాల మధ్య కల్వర్టు కోతకు గురై రాకపోకలకు ఇబ్బంది ఉండవద్దని, శ్రమదానంతో కల్వర్టును మరమ్మతులు చేసినట్లు రైతులు పేర్కొన్నారు.

ప్రతీ ఒక్కరు సభ్యత్వం తీసుకోవాలి

ఇబ్రహీంపట్నం: పంచాయతీ కార్యదర్శులు ప్రతీ ఒక్కరూ యూనియన్ సభ్యత్వ నమోదు చేసుకోవాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శుల సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా కార్యదర్శుల వారు మాట్లాడుతూ సమస్యల కోసం యూనియన్ అందరం కట్టడిగా ఉంటేనే సమస్యలు పరిష్కరవుతాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరేశ్, మండల అధ్యక్షులు శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

టీఎస్ పీఆర్టీయూ మండలాధ్యక్షుడిగా దరందీప్

కథలాపూర్: టీఎస్ పీఆర్టీయూ కథలాపూర్ మండలశాఖ అధ్యక్షుడిగా కథలాపూర్ జెడ్పీ హైస్కూల్‌కు చెందిన ఉపాధ్యాయుడు పాటిల్ దరందీప్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధానకార్యదర్శిగా ఎం.డీ ఇస్మాయిల్, అసోసియేట్ అధ్యక్షుడిగా గజెల్లి అశోక్, మహిళా ఉపాధ్యక్షురాలిగా ప్రసన్నదీప్తి, కార్యదర్శిగా అలిశెట్టి రమేశ్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలను పీఆర్టీయూ జిల్లా ప్రతినిధులు అమర్‌నాథ్‌రెడ్డి, నడిగడ్డ రాజు, కొగిల సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.

వెల్గటూర్ : వెల్గటూర్, ఎండపల్లి మండలాల పీఆర్టీయూటీఎస్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెల్గటూర్ మండల అధ్యక్షుడుగా నర్సింగం, ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్‌రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా వెంకటేశ్వర్‌రెడ్డి, కార్యదర్శిగా త్రిభువన్ దుర్గే, మహిళా కార్యదర్శిగా జమునను ఎన్నుకున్నారు.ఎండపల్లి మండల అధ్యక్షుడుగా నిమ్మ రవి, ప్రధాన కార్యదర్శిగా జోగం శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ప్రశాంత్, కార్యదర్శిగా తిరుపతి, మహిళా కార్యదర్శిగా వనిత లత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కల్లెడ గీత కార్మిక సంఘం కార్యవర్గం ఏర్పాటు

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గీత కార్మిక సంఘం కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తాళ్ల గంగన్న, ఉపాధ్యక్షుడిగా నేరెళ్ల గంగాధర్, క్యాషియర్‌గా మూల గంగరాజం, సభ్యులుగా పొన్నం శ్రీనివాస్, అనుపురం శంకరయ్య, పెరుమండ్ల బుచ్చయ్య, తాళ్ల సత్తన్న, శికారి గంగన్న, తాళ్ల మల్లేశంలను ఎన్నుకున్నారు.